
11-06-2025
బుధవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 254 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

జయభేరి, హైదరాబాద్, జూన్ 10 :

నేడు కాళేశ్వరం కమిషన్ ఎదుట తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హాజరుకానున్నారు. ఇప్పటికే ఈ జ్యుడీషియల్ కమిషన్ ఎదుట ఇరిగేషన్ అధికారులు, మాజీ అధికారులు, మాజీ ఆర్థికమంత్రి ఈటల రాజేందర్, మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. ఇప్పుడు మాజీ సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. కమిషన్ ఏం ప్రశ్నలు వేస్తుంది? అందుకు కేసీఆర్ ఏం సమాధానాలు చెబుతారు? ఆ తర్వాత ఆయన మీడియా ముందు మాట్లాడతారా? ఒకవేళ మాట్లాడితే ఏం మాట్లాడతారు? అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, రూపకల్పన, నిర్మాణం, నాణ్యతా లోపాలు, నిర్మాణ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు, వాటి వెనుక దాగి ఉన్న అక్రమాలు వంటి విషయాలపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్ వేసింది. ఈ కమిషన్‌కు భారతదేశపు మొట్టమొదటి లోక్‌పాల్, సుప్రీంకోర్టు

...మిగతాది 2 లో



## ఇందిరమ్మ ఉక్కు మనిషి.. మోడీ ట్రంపు మనిషి

- షాద్ నగర్ సభలో బిజెపి పై విరుచుకుపడ్డ
- టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

జయభేరి, హైదరాబాద్ :

ఇందిరమ్మతో మోడీకి పోలిక ఏంటి, మోడీ పదవుల కోసం పుట్టిన మనిషి, గాంధీ కుటుంబం త్యాగాల కోసం పుట్టింది. అని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ఈడెన్ గార్డెన్ లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఓవైపు మతవిద్వేశాలను రెచ్చగొడుతూ, మరోవైపు బయటి దేశాలకు ఊడిగం చేస్తున్న మోడీ నుంచి ప్రజలను కాపాడేందుకు, దేశ సమగ్రతను ఆవిష్కరించేందుకు సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. కుల మతాల మధ్య చిచ్చు పెట్టి దానినే రాజకీయంగా భావించే బిజెపికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. 400 స్థానాలు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేయాలని చూసిన మోడీకి భారతదేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో ఉన్నతమైన

...మిగతాది 2 లో



## రాహుల్, ఖర్గేలతో రేవంత్ మీటింగ్

జయభేరి, డిల్లీ, జూన్ 10 :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సమావేశమయ్యారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఇటీవల పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టే వారికి శాఖల కేటాయింపు అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. కొందరు ప్రస్తుత మంత్రుల శాఖలలో కూడా మార్పులు ఉండవచ్చనే ప్రచారం జరుగుతోంది. దీనిపైనా, ఇతర కీలక అంశాలపైనా ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం.ఈ సమావేశంలో మంత్రివర్గ కూర్పుతో పాటు రాష్ట్రంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపైనా విస్తృతమైన చర్చలు జరిగాయి. ముఖ్యంగా, రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అంశాలపై రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సభలకు సంబంధించిన తేదీలను త్వరగా ఖరారు చేయాలని, వాటికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు.తెలంగాణలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అంశాలపై కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రికి పలు సూచనలు చేసింది. ముఖ్యంగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, పాలనా వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దిశానిర్దేశం చేశారు.

## పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నా..

### గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలన్న ముఖ్యమంత్రి

- ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసులో వేగంగా విచారణ పూర్తి చేయాలని ఆదేశం
- పక్కాగా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో కఠిన శిక్షలు పడేలా చూడాలన్న సీఎం
- పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నా...గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలన్న ముఖ్యమంత్రి
- రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సిఎంకు వివరించిన డీజీపీ, ఉన్నతాధికారులు
- ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితి రాష్ట్రంలో తీసుకురావాలన్న సిఎం చంద్రబాబు



2 లో

జయభేరి, అమరావతి, జూన్ 10 :

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆడబిడ్డలపై జరిగిన రెండు ఘటలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేశారు. అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనపై సీఎం సమీక్షించారు. రెండు ఘటనలపై డీజీపీ సహా ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి దర్యాప్తు అంశాలను వివరించారు. అనంతపురం ఘటనలో తన్మయి అనే యువతి తెలిసిన వ్యక్తి చేతిలో హత్యకు గురికాగా....ఏడుగురాళ్లపల్లిలో బాలికపై కొద్దిమంది చాలా కాలంగా అత్యాచారానికి పాల్పడడం దారుణమని అన్నారు. ఈ రెండు ఘటనలపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పూర్తిగా తెలుసుకున్న ముఖ్యమంత్రి...ఈ కేసుల్లో నిందితులకు వెంటనే శిక్షలు పడాలని అన్నారు. వెంటనే విచారణ పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేసి ట్రయల్స్ పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక శ్రద్ధతో పక్కాగా ఆధారాలు సేకరించి నిందితులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని సీఎం అన్నారు.



## పసుపు బోర్డు ప్రారంభానికి అమిత్ షా

జయభేరి, హైదరాబాద్, జూన్ 10:


నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నట్లు ఎంపీ ధర్మపురి అర్వింద్తెలిపారు. సోమవారం జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డితో కలిసి ఢిల్లీలో హోం మంత్రి అమిత్ షాను కలిశారు.

...మిగతాది 2 లో

## హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలి

జయభేరి, అమరావతి, జూన్ 10 :

ఏపీలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులపై మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్రంగా స్పందించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆడబిడ్డలపై ఇన్ని అరాచకాలు జరుగుతుంటే హోంమంత్రి వంగలపూడి అనితకు చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. మహిళా హోం మంత్రి ఉన్న రాష్ట్రంలో ఆడబిడ్డలపై దారుణాలు జరగడం సిగ్గుచేటు అని అన్నారు. మహిళలను కాపాడలేని పరిస్థితిలో ఉన్న అనిత.. హోంమంత్రి పదవి ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. మహిళలపై జరుగుతున్న దాడులను పట్టించుకోకుండా.. జగన్, భారతిలను విమర్శించేందుకే ఆ పదవిని తీసుకున్నారా అంటూ నిలదీశారు. నా చేతిలో గన్ ఉందా, నాకు పవర్ ఉందా అంటూ చేతగాని మాటలు మాట్లాడుతూ ఉంటే రాజీనామా చేయాలని అనితను డిమాండ్ చేశారు.నగరి



నియోజకవర్గంలో మైనర్ బాలికపై అత్యాచారం జరిగినా.. అనంతపురం జిల్లాలో ఇంటర్ విద్యార్థిని కనిపించకపోయినా

...మిగతాది 2 లో

## కొంపముంచుతున్న ట్రంప్ విధానాలు

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఇందిరమ్మ ఉక్కు మనిషి.. మోడీ ట్రంపు మనిషి

ఆలోచనలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దళిత, బడుగు వర్గాలకు అండగా నిలిస్తే ఆ రాజ్యాంగాన్ని నిండు పార్లమెంటులో అపహాస్యం చేయడం బిజెపికే చెల్లిందన్నారు. రాజ్యాంగాన్ని తొలగించి మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. భారత సమూహాన్ని ఒక్క పిలుపుతో ముందుకు నడిపి స్వరాజ్యాన్ని తెచ్చిన మహాత్మా గాంధీని విమర్శించే స్థాయికి బిజెపి దిగజారింది అన్నారు. అందుకే ఈ కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందన్నారు. దేశ సంపదలో 40 శాతం అంబానీలకు, ఆదానీలకు అంట కడుతూ దళిత వర్గాలకు మట్టిని మిగిలిస్తున్న హీనస్థితి, దీనస్థితి భారతీయ జనతా పార్టీదని ఆయన స్పష్టం చేశారు. అందుకే కులగణన ద్వారా ఎవరి శాతం ఎంతో తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ పట్టుపట్టారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, బీసీలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించి అధికారంలోకి తీసుకువచ్చిన నేతలు కార్యకర్తల కోసం త్వరలోనే నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేసినప్పటికీ ప్రజల కోసం వివిధ పథకాలతో ముందుకు సాగుతున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రధాని మతం పేరుతో ప్రజలను వేరు చేస్తూ అంబానీ ఆదానీలతో చేయి కలిపి సామాన్య ప్రజలపై జిఎస్టి, పెట్రోలు, డీజిల్ ధరలు మోపుతున్నారని అన్నారు. దేశానికి నిజమైన శత్రువులు మోదీ, అమిత్ షా అని ఆయన ఆరోపించారు. పాకిస్తాన్తో యుద్ధం అర్ధాంతరంగా ఎందుకు ఆపాల్సి వచ్చిందో, అసలు ఎన్ని యుద్ధ విమానాలు నేలకులై లెక్క చెప్పడానికి కూడా భయపడుతున్న మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ట్రంపు చెప్పగానే యుద్ధం ఆపడం వెనుక అంతర్యం ఏమిటో? ప్రజలు గుర్తించాలన్నారు. రాష్ట్రంలో పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తే, అదే 10 ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి సర్వనాశనం చేసిందన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని, మహనీయుల చరిత్రలను వక్రీకరించాలని చూస్తున్న వీరి ప్రయత్నాలను సమైక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మోడీకి దేశం మీద కన్నా తన పదవి మీదే వ్యామోహం ఎక్కువ అని స్పష్టం చేశారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి మత వివాదాలు సృష్టించడం తప్ప పాలనకు పనికిరారని, వారిద్దరు ఈ రాష్ట్రానికి చేసిన మేలు ఏమీ లేదని మంత్రులుగా అనర్హులని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, ఐ ఎన్ టి యు సి నాయకులు కరుణాకర్, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఇంచార్జ్ తారా నాయక్, మరో చైర్మన్ జైపాల్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, స్థానిక నాయకులు తాంద్ర కాశీనాథ్ రెడ్డి, బాబర్ ఖాన్, శ్యాంసుందర్ రెడ్డి, విశ్వం, శివశంకర్ గౌడ్, చెన్నయ్య, తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి, రఘు, జగదీశ్వర్, బాలరాజ్ గౌడ్, భార్గవ్ కుమార్ రెడ్డి, కొత్తపేట ఉస్మాన్, బస్వం, తిరుపతి రెడ్డి, జమ్రూత్ ఖాన్, మొహమ్మద్ ఇబ్రహీం, సయ్యద్ సాదిక్, రాయికల్ శ్రీనివాస్, లింగారెడ్డిగూడెం అశోక్, అనసూయ, పిట్టల రజిత, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నా..

మహిళలపై నేరాల విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలన్నారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలపై క్షణికావేశంలోనో...గంజాయి మత్తులోనో...వ్యవస్థీకృతంగానో నేరాలకు పాల్పడే వారికి శిక్షతప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందని సీఎం అన్నారు. ఈ రెండు ఘటనలే కాకుండా... మహిళలపై అఘాయిత్యాలకు, వారిపై హింసకు, లైంగిక దాడికి ఎవరు పాల్పడినా గట్టి సందేశం ఇచ్చేలా పోలీస్ శాఖ దృర్యాప్తు, చర్యలు ఉండాలని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని...దీంతో నేటికీ కొందరు పాత అలవాట్లను మానుకోవడం లేదని అన్నారు. ముఖ్యంగా గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నానని....100 శాతం మార్పు కనిపించాలని సీఎం తెలిపారు. ఈ సమీక్షలో చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇంటలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్రలడ్డా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హోంమంత్రి రాజీనామా చేయాలి




పట్టించుకోలేదని రోజా విమర్శించారు. పరిటాల సునీత నియోజకవర్గంలో 14 మంది టీడీపీ నేతలు అత్యాచారానికి పాల్పడ్డారని.. ఈ అమానవీయ ఘటనకు కూటమి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రంలో ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వం చొరవ చూపడం లేదని.. బాధితులకు న్యాయం జరగడం లేదని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ స్పందించకపోవడాన్ని రోజా తప్పుబట్టారు. మహిళలపై హింస పెరిగినా పవన్ కల్యాణ్ స్పందిచడం లేదని.. చంద్రబాబు, లోకేశ్, పవన్ ముగ్గురూ మహిళలపై స్పందించకుండానే నిద్రపోతున్నారని విమర్శించారు.సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దారుణమని రోజా అన్నారు. జగన్, భారతి క్షమాపణలు చెప్పాలని కూటమి నేతలు డిమాండ్ చేయడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. క్షమాపణ అంటూ చెప్పాల్సి వస్తే ఆడబిడ్డ పుట్టుక గురించి తప్పుగా మాట్లాడిన చంద్రబాబు క్షమాపణ చెప్పాలని అన్నారు. ఆడపిల్ల కనిపిస్తే ముద్దు పెట్టాలి.. లేదంటే కడుపు చేయాలని మాట్లాడిన బాలకృష్ణపై కేసులు పెట్టాలని తెలిపారు. జగన్ లండన్‌కు వెళ్తే తప్పుడు వ్యాఖ్యలు చేసిన నారా లోకేశ్‌పై కేసు పెట్టాలన్నారు. జగన్‌ను రేణుకా చౌదరి దారుణంగా దూషించారని.. వారిపై ఎందుకు కేసు పెట్టలేదని ప్రశ్నించారు. తనను బండారు సత్యనారాయణ బూతులు తిట్టారని.. ఆయనపై ఎందుకు కేసులు పెట్టలేదని నిలదీశారు.

## పసుపు బోర్డు ప్రారంభానికి అమిత్ షా

కార్యాలయ ప్రారంభోత్సవ అధికారిక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్మాట్లాడుతూ.. పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవంతో పాటు బోర్డు అధికారిక లోగోను కూడా అమిత్ షా ఆవిష్కరిస్తారని వెల్లడించారు.పసుపు బోర్డు ఏర్పాటుపై ప్రధాని మోదీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమం జూన్ చివరి వారంలో ఉంటుందని స్పష్టం చేశారు. కచ్చితైన తేదీని త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించారు. రాష్ట్ర సర్కార్ సైతం ఈ విషయంలో తనవంతు పాత్రను పోషిస్తోంది. నిజామాబాద్లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని జాతీయ పసుపు బోర్డుకు కేటాయిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. దేశంలో పసుపు పండించే సమాజానికి సాధికారత, ఆవిష్కరణ, ప్రపంచ మార్కెట్ ప్రాప్యత, కొత్త శకానికి ప్రతీకగా ఈ లోగో ఉండనుందని ఎంపీ అర్వింద్ తెలిపారు. ఈ బోర్డు ప్రధానంగా పసుపు సాగుదారులకు ఒక మలుపుగా నిలువనుందని అర్వింద్ తెలిపారు. అలాగే సహకార సంఘాల స్ఫూర్తిని, రైతుల నేతృత్వంలోని అభివృద్ధిని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కొంపముంచుతున్న ట్రంప్ విధానాలు

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొస్తున్న వలస విధానాలపై స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గత నాలుగు రోజులుగా లాస్ ఏంజిల్స్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ఆందోళనలు మరింత ఉద్ధృతమవుతోన్న నేపథ్యంలో మరిన్న బలగాలను పంపాలని ట్రంప్ ఆదేశించారు. సుమారు 700 మెరీన్లను తాత్కాలికంగా లాస్ ఏంజిల్స్‌లో మోహరించాలని ఆయన సూచించారు. అంతేకాదు, 'నిరసనకారులకు తగిన గుణపాఠం ఉంటుంది' అంటూ ఆయన హెచ్చరించారు.**




**పర్యాటక రంగంలో ఆదాయ నష్టం, ఉపాధి అవకాశాల క్షీణత, కంపెనీల వెనక్కి తగ్గడం వంటి పరిణామాలు ట్రంప్ విధానాల పరిణామాలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. భారతీయ సంతతిపై కూడా ఈ చర్యలు గణనీయమైన ప్రభావం చూపుతున్నాయి. భవిష్యత్తులో అమెరికా ఈ విధానాలను సమీక్షించి, ఆర్థిక స్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాలను కాపాడుకునే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.**

డొనాల్డ్ ట్రంప్ తన ఎన్నికల ప్రచారంలో ''మేక్ అమెరికా గ్రేట్ అగెయిన్'' నినాదంతో అగ్రరాజ్యానికి పూర్వ వైభవం తెస్తానని హామీ ఇచ్చారు. అయితే, ఆయన అధ్యక్షుడిగా రెండవసారి అధికారం చేపట్టిన తర్వాత తీసుకుంటున్న నిర్ణయాలు, ముఖ్యంగా టారిఫ్ ఆంక్షలు, అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఊహించని నష్టాలను కలిగిస్తున్నాయని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. చైనాతో సహా అనేక దేశాలపై విధించిన భారీ సుంకాలు, కఠిన వీసా నిబంధనలు, ఇతర విధానాలు అమెరికా యొక్క పర్యాటక రంగం, ఉపాధి అవకాశాలు, వ్యాపార విస్తరణను దెబ్బతీస్తున్నాయిట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, చైనాతో సహా అనేక దేశాలపై భారీ సుంకాలను విధించారు. చైనా ఉత్పత్తులపై ఏకంగా 155% సుంకం విధించాలన్న నిర్ణయం ఆర్థిక ఉద్రిక్తతలను తీవ్రతరం చేసింది. ఈ సుంకాలు అమెరికా ఆర్థిక ప్రయోజనాలను కాపాడతాయని ట్రంప్ భావించినప్పటికీ, ఫలితాలు ఊహించిన దానికి విరుద్ధంగా ఉన్నాయి. ఆర్థిక నిపుణుల అంచనా ప్రకారం, ఈ టారిఫ్ విధానాల వల్ల 2025లో అమెరికా పర్యాటక రంగంలో సుమారు 100 బిలియన్ డాలర్ల ఆదాయ నష్టం జరిగే అవకాశం ఉంది.

అదనంగా, ఈ ఆంక్షలు అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను దెబ్బతీసి, స్థానిక ఉపాధి అవకాశాలను కూడా తగ్గిస్తున్నాయి.ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న మునుపటి కాలంలో, 2024లో అమెరికా సుమారు 7 కోట్ల మంది పర్యాటకులను ఆకర్షించి, 155 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఈ ఆదాయం హోటళ్లు, రిటైల్ దుకాణాలు, రవాణా, ఆహార-పానీయ రంగాలను సమృద్ధిగా ఉంచింది. అయితే, ట్రంప్ కొత్త టారిఫ్ విధానాలు, కఠిన వీసా నిబంధనల కారణంగా 2025లో పర్యాటకుల సంఖ్య 14% తగ్గినట్లు అంచనా వేయబడింది. కెనెడా నుంచి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడా ఐదవ వంతుకు పడిపోయింది. దీని ఫలితంగా, పర్యాటక రంగంలో ఖర్చు సుమారు 9 బిలియన్ డాలర్లు తగ్గినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి, ఇది హోటళ్లు, రిటైల్ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రంప్ యొక్క టారిఫ్ విధానాలు, ఆర్థిక అనిశ్చితి అమెరికాలో వ్యాపార విస్తరణను ప్రభావితం చేస్తున్నాయి. డెల్టా ఎయిర్‌లైన్స్, బెల్లూస్కూరా వంటి సంస్థలు తమ ఆర్థిక అంచనాలను సవరించుకుంటున్నాయి.

బ్రిటన్‌కు చెందిన క్యారెక్టర్ గ్రూప్, మద్యం తయారీ దిగ్గజం డియాగో వంటి కంపెనీలు కెనెడా, మెక్సికోపై విధించిన సుంకాల కారణంగా తమ వ్యాపార ప్రణాళికలను మార్చుకుంటున్నాయి. డియాగో సంస్థ ఒక్కటే సుమారు 2 బిలియన్ డాలర్ల నష్టాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని అంచనా. అదనంగా, ఆపిల్ సీఈవో టిమ్ కుక్ ట్రంప్ హెచ్చరికలను ఖాతరు చేయకుండా, ఐఫోన్ తయారీని భారత్‌లో కొనసాగిస్తున్నారు.

జాన్ డీర్ వంటి ట్రాక్టర్ తయారీ సంస్థలు కూడా తమ ఉత్పత్తి రంగాన్ని కెనెడాకు తరలించే ఆలోచనలో ఉన్నాయి. ఈ చర్యలు అమెరికాలో స్థానిక ఉపాధి అవకాశాలను తగ్గిస్తున్నాయి.ట్రంప్ విధానాలు భారతీయ సంతతి అమెరికన్లు, భారతీయ వలసదారులపై కూడా ప్రభావం చూపుతున్నాయి. భారత ఉత్పత్తులపై సుంకాల విషయంలో కొంత ఉపశమనం లభించినప్పటికీ, హెచ్1బీ వీసా నిబంధనల కఠినత, గ్రీన్ కార్డ్ ఉన్నవారిని బహిష్కరించే హెచ్చరికలు, స్వదేశానికి పంపే డబ్బుపై 5% సుంకం వంటి చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నిర్ణయాలు భారతీయ సంతతి వ్యాపారవేత్తలు, ఉద్యోగుల ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయి. అయినప్పటికీ, భారత్‌లో ఐఫోన్ తయారీ వంటి చర్యలు భారత ఆర్థిక వ్యవస్థకు లాభదాయకంగా ఉన్నాయి.''మేక్ అమెరికా గ్రేట్ అగెయిన్'' నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్ విధానాలు, ముఖ్యంగా టారిఫ్ ఆంక్షలు, కఠిన వీసా నిబంధనలు అమెరికా ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తున్నాయి. పర్యాటక రంగంలో ఆదాయ నష్టం, ఉపాధి అవకాశాల క్షీణత, కంపెనీల వెనక్కి తగ్గడం వంటి పరిణామాలు ట్రంప్ విధానాల పరిణామాలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. భారతీయ సంతతిపై కూడా ఈ చర్యలు గణనీయమైన ప్రభావం చూపుతున్నాయి.

భవిష్యత్తులో అమెరికా ఈ విధానాలను సమీక్షించి, ఆర్థిక స్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాలను కాపాడుకునే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

లాస్ ఏంజిల్స్ నగరంలోని వలసదారుల నిర్బంధ కేంద్రం వద్ద వందలాది మంది గుమికూడి ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 'సిగ్గు! సిగ్గు! సిగ్గు' అంటూ ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. నిరసనలు అదుపుతప్పడంతో పోలీసులు ఫ్లాష్‌బాంబ్‌లు, రబ్బరు బుల్లెట్లను ప్రయోగించి వారిని చెదరగొట్టే ప్రయత్నం చేశారు. అయినాసరే ఆందోళనకారులు వెనక్కి తగ్గడం లేదు. ప్రభుత్వ ఆస్తులు, సిబ్బందిని రక్షించేందుకు సైన్యం తాత్కాలికంగా ఒక బెటాలియన్‌ను మోహరించనుంది. ఇప్పటివరకు ట్రంప్ ప్రభుత్వం ఇన్సరెక్షన్ యాక్ట్‌ను అమలు చేయలేదు. ఇది అమలయ్యే దశకు వెళ్లితే, పౌర చట్టాల అమలులో సైన్యం ప్రత్యక్షంగా పాల్గొంటుంది.కాలిఫోర్నియా ప్రభుత్వం ట్రంప్ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ... నేషనల్ గార్డ్, మెరైన్స్ మోహరింపును నిలిపివేయాలని కోర్టులో వ్యాజ్యం దాఖలు చేసింది. రాష్ట్ర అధికారం, ఫెడరల్ చట్టాలకు ఇది విరుద్ధమని రాష్ట్ర అధికారులు వాదిస్తున్నారు. గవర్నర్ గెవిన్ న్యూసమ్ మాట్లాడుతూ.. ఇప్పటికే పంపిన 2,000 మందికి తోడు మరో 2,000 నేషనల్ గార్డ్ దళాలను ట్రంప్ పంపించనున్నారని తెలిపారు. హాలీవుడ్ చిత్ర పరిశ్రమ కేంద్రమైన లాస్ ఏంజిల్స్ నగరం.. గతంలోనూ అనేక ఆందోళనలు, నిరసనలకు కేంద్రంగా నిలిచింది. 1968లో తూర్పు ప్రాంతంలో 15 వేల మంది విద్యార్థులు తరగతులను బహిష్కరించి ఆందోళనలకు దిగారు. తమను చిన్న చూపు చూస్తున్నారని, శ్వేత జాతీయులకు ప్రాధాన్యత ఇస్తూ.. మెక్సికన్ అమెరికన్లకు మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలతో విద్యార్థులు నిరసనకు దిగారు. పాఠ్యాంశాలను మార్చాలని, ద్విభాషా విద్యను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన షికానో పౌర హక్కుల ఉద్యమానికి స్ఫూర్తినిచ్చింది.

# కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్



▶▶ మొదటిపేజీ తరువాయి

మాజీ న్యాయమూర్తి అయిన పినాకి చంద్ర ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు.ఈ కమిషన్ ఇప్పటికే వంద మందికిపైగా కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన ఇంజనీర్లు, రిటైర్ అయిన మాజీ ఇంజనీర్లు, ఆర్థిక శాఖ అధికారులను, కాగ్ (CAG) అధికారులతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టుతో పరోక్షంగా, ప్రత్యక్షంగా సంబంధం ఉన్న అధికారులను విచారించింది. ఆ తర్వాత మాజీ ఆర్థికమంత్రి, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను జూన్ 6, 2025న కమిషన్ విచారణ జరిపింది. జూన్ 9, 2025న మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్ రావును విచారణ జరిపింది. ఇక ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను జూన్ 11, 2025న విచారణకు రావాలని నోటీసులు పంపింది. అయితే, తొలుత కేసీఆర్‌ను జూన్ 5వ తేదీన హాజరు కావాలని నోటీసులు పంపగా, కేసీఆర్ విజ్ఞప్తి చేయగా జూన్ 11వ తేదీకి విచారణను వాయిదా వేసింది. అధికారులను విచారణ జరిపిన సమయంలో, కాళేశ్వరం ప్రాజెక్టు కీలక నిర్ణయాలన్నీ నాటి సీఎం కేసీఆర్ వద్దే జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే తాము పని చేశామని చెప్పడంతో కమిషన్ కేసీఆర్‌ను విచారణ జరపాలని నిర్ణయించి, ఆ మేరకు నోటీసులు జారీ చేసింది.ప్రపంచంలో అరుదైన ఇంజనీరింగ్ అద్భుతమని బీఆర్ఎస్ ప్రచారం చేయగా, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రచారం చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టులోని లక్ష్మి బ్యారేజీ (మేడిగడ్డ)లోని ఏడో బ్లాక్‌లోని 16 నుంచి 21 పిల్లర్లు కుంగిపోయాయి. దీంతో బ్యారేజీలోని కొంత భాగం దెబ్బతిని, నీరు లీక్ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (NDSA) అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో కూడా లోపాలు ఉన్నాయని చెప్పింది. మేడిగడ్డ బ్యారేజీలో ఉన్న డిజైన్, నిర్మాణ లోపాలు అన్నారం (సరస్వతి), సుందిళ్ల (పార్వతి) బ్యారేజీలలో కూడా ఉన్నట్లు NDSA గుర్తించింది. ఈ బ్యారేజీలలో కూడా "డిస్ట్రెస్ కండిషన్స్" (నష్టం సూచనలు), లీకేజీలు కనిపించాయని పేర్కొంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద మానవ నిర్మిత విపత్తు అని ప్రకటన చేసింది. దీనిపై జ్యుడీషియల్ కమిషన్ ద్వారా విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొంది. అయితే, దీనిపై బీఆర్ఎస్ నేతలు ఎదురు దాడికి దిగారు. కాళేశ్వరం తెలంగాణకు జీవనాడి అని, తమ పార్టీని అప్రతిష్ట పాలు చేసే కుట్రగా మాజీ మంత్రి హరీశ్ రావు కమిషన్ ఎదుట హాజరైన అనంతరం వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, కేసీఆర్‌ను అప్రతిష్ట పాలు చేసే కుట్రగా అభివర్ణించారు. భాక్రానంగల్, నాగార్జున సాగర్ వంటి ప్రాజెక్టులను దశాబ్దాలుగా పూర్తి చేయలేకపోయిన కాంగ్రెస్ పార్టీ, అతి తక్కువ కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేశారన్న దుగ్ధతో ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఇలా కాళేశ్వరం ప్రాజెక్టు రెండు పార్టీల మధ్య రాజకీయ యుద్ధానికి తెర లేపింది. ఈ క్రమంలోనే కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ఎదుట ఏం మాట్లాడతారు? ఆ తర్వాత మీడియాతో మాట్లాడతారా? ఏం మాట్లడాతారు? అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యేందుకు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ చాలా హోం వర్క్ చేశారు. పలు సార్లు కాళేశ్వరం ప్రాజెక్టు మాజీ ఇంజనీర్లు, నీటి పారుదల రంగ నిపుణులు, మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్ రావుతో సమావేశమై చర్చించారు. నాడు ప్రాజెక్టు ప్రణాళిక దశ నుంచి పూర్తయ్యే వరకు తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకున్నారు. రాజకీయంగా ఎలా ఎదుర్కోవాలన్న అంశంపైన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోను, హరీశ్ రావుతోను చర్చించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ చేసిన విచారణ అంశాలు, ఇప్పటివరకు జరిగిన పరిణమాల వివరాలు, కమిషన్ ఎదుట హాజరయినప్పుడు హరీశ్ రావును సంధించిన ప్రశ్నలు వాటి సమాధానాలపైన చర్చ జరిగినట్లు సమాచారం. విచారణకు హాజరయ్యే ముందు అంటే బుధవారం మరో దఫా తెలంగాణ భవన్‌లో పార్టీ సీనియర్ నేతలతో చర్చించిన తర్వాత బీఆర్‌కే భవన్‌లోని కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం శంకుస్థాపన

✍ జయభేరి, మేడిపల్లి :

ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నది ప్రజా పాలన ప్రభుత్వం ఆలోచన అని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహోతర కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 13, 27 & 28వ డివిజన్ లో టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్, శంకుస్థాపన చేసినారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కమీషనర్ శైలజ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాపోలు రాములు, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, 13 డివిజన్ కార్పొరేటర్ దానగాళ్ల అనిత యాదగిరి, 28 వ డివిజన్ చీరాల నర్సింహా, 27 వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ తోటకూర రజిత రాజు యాదవ్, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, పులకండ్ల జంగా రెడ్డి, బొమ్మక్ కళ్యాణ్, సుమన్ నాయక్, పద్మారెడ్డి, కీసర గుట్ట బోర్డు మెంబెర్ రాపోలు పెద్ద శంకరయ్య, సీనియర్ నాయకులు నత్తి మైసయ్య, కంటెస్ట్ కార్పొరేటర్లు రాపోలు ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి, లింగంపల్లి వెంకటేష్ గౌడ్, హరినాథ్ రెడ్డి, మధు సుధన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ ఈ ఎన్ సీ ఆఫీస్ దగ్గర భారీ ధర్నా

- తెలంగాణ రాష్ట్రంలో బిల్లులు రాని చిన్న కాంట్రాక్టర్లు అందరూ హాజరు కాగలరు
- కాంట్రాక్టు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇరగ దిండ్ల కృష్ణ పిలుపునిచ్చారు

✍ జయభేరి, దేవరకొండ :

హైదరాబాదులోని ఎర్ర మంజిల్ ఈ ఎన్ సీ ఆఫీస్ కు బుధవారం ముట్టడి కార్యక్రమానికి తెలంగాణలో ఉన్న బిల్లులు రాని చిన్న కాంట్రాక్టర్లు అందరూ ఉదయం 10 గంటలకు తప్పక అందరూ రాగలరు. ఈ సందర్భంగా కాంట్రాక్టు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇరగ దిండ్ల కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లింపుల విషయం మర్చిపోయినట్లుగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 07.01.2024 నాడు ఒక పేమెంట్ రిలీజ్ చేశారు. దాని తర్వాత నేటి వరకు తేదీ:06.06.2025 వరకు 18 నెలల కాలం అవుతుంది. కానీ నేటి వరకు ఒక పేమెంట్ కూడా చేయలేదు.18 నెలలు డబ్బులు రాకపోతే సదరు మనిషి ఎంత నరకం అనుభవిస్తాడో మనందరికీ తెలుసు అదిలాబాద్ జిల్లాకు చెందిన గట్టు ప్రవీణ్ అనే వ్యక్తి కాంట్రాక్టర్ బిల్లులు రాక తెచ్చిన అప్పులు వడ్డీకి వడ్డీ పెరిగి తీవ్రమైన మానసిక వేదనతో మే నెల తొమ్మిదో తారికినాడు గుండెపోటుతో మరణించినాడు ఈ కాంట్రాక్టర్ కు 50 లక్షలు బిల్లులు రావాలి ఇంకా రాలేదు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గ్రామానికి చెందిన కన్నమనేని తిరుపతయ్య యాదవ్ అనే కాంట్రాక్టర్ 03.05.2025 నాటినుండి పిచ్చివాడై తిరుగుతున్నాడు. ఇప్పటికీ ఇతనికి 20 లక్షలు బిల్లులు రాక పిచ్చివాడై తిరుగుతున్నాడు.

ఈ విధంగా చెప్పుకుంటూ పోతే చాలామంది బిల్లులు రాని వారు ఉన్నారు. మేము చేసిన పనులు ప్రజల సౌకర్యం కోసం అభివృద్ధి పనులు చేశాము. బిల్లులు రాలేక పిచ్చి వాళ్ల లాగా తిరుగుతున్నాము. కాబట్టి కాంట్రాక్టర్ మిత్రులారా ఒకసారి ఆలోచన చేయండి. తెలంగాణ ప్రభుత్వం వెంటనే పదో తారీకు లోపల చిన్న కాంట్రాక్టర్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. చేయని యెడల పదో తారీకు తర్వాత అన్ని జిల్లాల నుండి హైదరాబాద్ ఈ ఎన్ సీ ఆఫీస్ దగ్గర భారీ ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేస్తాం. దయచేసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రివర్గ బృందం మా యొక్క చిన్న కాంట్రాక్టర్ లను అర్థం చేసుకొని మా యొక్క బిల్లులను వెంటనే విడుదల చేయాలని మా కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. మా బిల్లులు ఇచ్చేంతవరకు ఈ ఎన్ సీ ఆఫీస్ ముందు నుండి కదిలే ప్రసక్తే లేదు అని అన్నారు.

## అక్టోబర్ 2న మహిళా సంఘాల సోలార్ ప్లాంట్ల ప్రారంభం

- మంత్రి సీతక్క

✍ జయభేరి, హైదరాబాద్, జూన్ 10:

మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను అక్టోబర్ 2న ప్రారంభించాలని మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఐదులోపు పిల్లలకు అవసరమైన శస్త్రచికిత్సలు చేయిస్తామని తెలంగాణ మంత్రి సీతక్క తెలిపారు. త్వరలో బాలభరోసా పథకం ప్రారంభం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు... 22 జిల్లాల్లో నవంబర్ లోపు ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మించాలని చెప్పారు. పాఠశాలలు ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ చేయాలన్నారు. వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మిస్తామని సీతక్క పేర్కొన్నారు.

## శాలువాలతో ఘనంగా సత్కారం

✍ జయభేరి, దేవరకొండ :

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా OBC వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ ఈరోజు అధ్యక్షుడు NVT, ప్రధాన కార్యదర్శి K రాజు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, శ్రీధర్ DGS AO HYD, సభ్యులతో కలిసి ఎన్నిక కాబడిన ఆఫీస్ బేరర్స్ పేర్లతో కూడిన లిస్టు ని శ్రీ ప్రియదర్శి పంకజ్ CDO&DGM, పి రాజ్ కిరణ్ AGM,(HR) శ్రీకాంత్ AGM, liaison ఆఫీసర్ for OBC, లక్ష్మణ్ CM (IR) మహిపాల్ CM HR వారిని కలిసి ఆఫీసు bearers లిస్ట్ అందచేసినారు. ఓబీసీ లకు సపోర్ట్ గా ఉండాలని కోరినారూ ,అనంతరం వారిని శాలువాలతో బొకేలతో ఘనంగా సత్కరించినారు. అనంతరం SBI ఆఫీసర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ,అధ్యక్షులు, సెక్రటరీ జనరల్, ఆంజనేయ ప్రసాద్, శంకర్, కృష్ణంరాజు నీ ఘనంగా సత్కరించారు.



SBISUHC ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు శాండిల్య, శ్రీధర్ ని ఘనంగా సత్కరించినారు. అనంతరం SBI SCST వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ సర్కిల్ ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు భార్గవ్, సూర్యం ని ఘనంగా సత్కరించారు, ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ రికగ్నిజుడు కావడానికి, ఎలక్షన్స్ ప్రశాంతంగా కావడానికి సాయపడ్డ ప్రతి ఒక్కరికి పేరుపేరునా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో DGS HQ విజయ్ కుమార్, DGS HQ భాస్కర్, D బాబు, రవి, రతన్, రాజు, B సురేష్, ఓబీసీ సభ్యులు పాల్గొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్.

## కరాటే బెల్టు ప్రధానం

✍ జయభేరి, దేవరకొండ :

జేకే ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ దేవరకొండ బెల్ట్ అవార్డు సెర్మని బెల్టులు బహుకరించిన మాస్టర్స్ ముఖ్య అతిథులు దేవరకొండ ప్రాంతంలో కరాటేకు మంచి ఆధారనా ఉన్నది అని తెలియజేసినారు.

కరాటే ద్వారా ఆత్మ రక్షణతో పాటు మానసిక ప్రశాంతత వృద్ధి చెందుతుందని దేవరకొండ కొండమల్లేపల్లి ఎస్సైలు రవ్వ కోటేష్, అజ్మీర రమేష్, మౌనిక, అన్నారు. జే కే ఏ షాటోకాన్ కరాటే అసోసియేషన్ దేవరకొండ బెల్ట్ అవార్డు సెర్మని కార్యక్రమాన్ని సోమవారం స్థానిక పిపిఆర్ ఫంక్షన్లో నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్సై లు రవ్వ కోటేష్, అజ్మీర రమేష్, మౌనిక లు మాట్లాడుతూ విద్యతోపాటు ఇతర నైపుణ్యాలను పెంపొం దించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆర్కే ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలలో చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కరాటే స్కూల్ గేమ్స్ తోపాటు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తూ భవి ష్యత్తులో ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని తెలి పారు. ఈ సందర్భంగా చిన్నారుల ప్రదర్శనను తిలకించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏకాగ్రత ద్వారా విజయాలు సాధించవచ్చని బాలికలకు కరాటే ఎంతో దోహదం చేస్తుం దని తెలిపారు. తెలంగాణ ఏపీ బెల్టుల ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ మాట్లాడుతూ వివిధ రంగాలలో చిన్నారులు మంచి ప్రతిభను ఘనపరిచారని మాస్టర్ చిత్తనూరి శ్రీనివాసును అభినంది స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ శ్రీనివాస్ ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు విజయ్, అన్వర్, ప్రేమ్ కుమార్, ఇమ్రాన్, ఎండి మక్బూల్, దయా కర్, శ్రీనివాస్, నరసింహ, మధు, అలంపల్లి రాము, చంద్రకళ మాస్టర్స్ సురేష్, సైదులు, వెంకట్, లక్ష్మణ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## తలసాని శంకర్ విగ్రహ ఆవిష్కరణ

- తుర్కపల్లిలో తలసాని శంకర్ యాదవ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం
- శంకర్ యాదవ్ ఆశయ సాధనకు కృషి చేయాలన్న మాజీ మంత్రులు

✍ జయభేరి, శామీర్ పేట్, జూన్ 10 :

తలసాని శంకర్ యాదవ్ కార్మిక పక్షపాతి అని, కార్మికుల సంక్షేమం కోసం ఆయన ఎంతో కృషి చేశారని మాజీమంత్రి హరీష్ రావు అన్నారు. మంగళవారం శామీర్ పేట్ మండలం తుర్కపల్లి లోని శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ వర్తకుల సంఘం అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం తలసాని శంకర్ యాదవ్ విగ్రహాన్ని మాజీమంత్రులు మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి హరీష్ రావు ఆవిష్కరించి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసాని శంకర్ యాదవ్ బోయిన్ పల్లి, మోండా మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షునిగా పని చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా కార్మికుల కోసం నిరంతరం పాటు పడి, వారి సంక్షేమం కోసం పాటు పడ్డారని, ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, తలసాని శంకర్ యాదవ్ సోదరులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






## ఉప్పర్ పల్లి, మురహరిపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

- రైతుల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు
- భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు - తాసిల్దార్ యాదగిరి రెడ్డి

✍ జయభేరి, శామీర్ పేట్, జూన్ 10 :

శామీర్ పేట మండలం ఉప్పర్ పల్లి, మురహరిపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. కాగా ఉప్పర్ పల్లిలో లబ్ధిదారుల నుంచి 100 భూ సంబంధిత ఫిర్యాదులు అందగా, మురహరిపల్లి గ్రామంలో 55 ఫిర్యాదులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన అధికారులు, భూ సమస్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, ఈ సదస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట ఓ ఆర్ ఆర్ సమీపంలో ప్రమాదం

- కెమికల్ ట్యాంకర్ బోల్తా పడి చెలరేగిన మంటలు
- మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



✍ జయభేరి, శామీర్ పేట్, జూన్ 10 :

డ్రైవర్ అజాగ్రత్త వల్ల ట్యాంకర్ బోల్తా పడి మంటలు చెలరేగాయి. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ముంబై నుండి శంభాపేట లోని అల్ మెలో కంపెనీకి కెమికల్స్ సరఫరా చేసి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో శామీర్ పేట నుండి కీసర వైపు వెళ్ళే సర్వీస్ రోడ్డు వద్దకు రాగానే డ్రైవర్ అజాగ్రత్త నడపడం వల్ల ఒక్కసారిగా బోల్తా పడి ట్యాంకర్ లో నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో పరిసర ప్రాంతాలకు మంటలు వ్యాపించి చెట్లు, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న శామీర్ పేట పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ట్యాంకర్ యజమాని ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.



## మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి



✍ జయభేరి, చందంపేట :


చందంపేట మండలం రేకులగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ అంజయ్య మనుమరాలు మొదటి జన్మదిన వేడుకలో భాగంగా.. పెద్దవూర మండలంలోని పులిచర్ల గ్రామానికి చెందిన హైమావతి రామకృష్ణ కుమార్తె (హాసినీ) మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు, PACS చైర్మన్ ఈ కార్యక్రమంలో ఇప్ప తిరుపతి రెడ్డి, కోరుట్ల యువ నాయకులు వెంకన్న గౌడ్, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, తిరుపతయ్య, శేఖర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులతో సమావేశం



✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయము నందు వీధి వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశం లో వీధి వ్యాపారులతో కామన్ ఇంట్రెస్టెడ్ గ్రూప్స్ సంఘాలు ఏర్పాటు చేయడం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో మున్సిపల్ కమిషనర్, బ్యాంక్ మానేజెర్స్, మున్సిపల్ సిబ్బంది, సక్రు నాయక్, మెప్మా జగమంతు, ఆర్‌పిలు వీధి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



## భూనిర్వాసితులకు చెక్కుల పంపిణీ కార్యక్రమము

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ MLA నేనావత్ బాలు నాయక్ దేవరకొండ కార్యాలయము నందు డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబందించిన నసర్లపల్లి భూనిర్వాసితులకు, అక్కంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబందించిన పెద్ద మునిగల్ భూనిర్వాసితులకు, పెద్దగట్టు లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబందించిన నంభాపురం మజిర పెద్దగట్టు భూనిర్వాసితులకు చెక్కుల పంపిణీ కార్యక్రమము నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమములో నేనావత్ బాలు నాయక్ MLA దేవరకొండ, రాజస్వ మండలాధికారి దేవరకొండ సంబందిత శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి



**జయభేరి, కొండమల్లేపల్లి :**

యువత అన్ని రంగాల్లో రాణించాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది అని ఆయన అన్నారు. జిల్లాస్థాయిలో క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ నాయకుడు అగ్గనూర్ బస్వం జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి



**జయభేరి, షాద్ నగర్. జూన్ 10 :**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అగ్గనూర్ బస్వం జన్మదిన సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, నేతలు రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, జంగారి రవి, మహబూబ్, బాలరాజు గౌడ్, ముబారక్ అలీ ఖాన్, దామోదర్ రెడ్డి, ఖదీర్, గిరి యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సమక్షంలో పుట్టినరోజు వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మాజీ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా BRSV దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కె ఎల్ రెడ్డి నగర్, HCL నగర్ కాలనీల్లో 64 లక్షలతో జరిగిన సీసీ రోడ్ల అభివృద్ధి పనుల ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఈశ్వర్, శ్రావణ్ కుమార్, రాజు, శ్రీనివాస్, మల్లయ్య, చెల్లయ్య, నర్సింగ్, కార్తిక్, రాజేష్ మరియు స్థానిక నాయకులు కుంటి కృష్ణ, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, అల్లాడి కృష్ణ యాదవ్, రఘు, శ్రీనివాస్, శంకర్, నర్సింగ్, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- పల్లెపహాడ్ లో బడిబాట కార్యక్రమం
- ప్రైవేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు
- ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకు పోటీ తత్వం పెంపొందుతుంది
- 90 శాతం ఉద్యోగాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికే వస్తున్నాయి
- పిల్లల్ని ప్రైవేట్ స్కూలుకు పంపించవద్దని తల్లిదండ్రులకు సూచన
- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల



**జయభేరి, గజ్వేల్, జూన్ 10 :**

ప్రైవేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలతో కూడిన మెరుగైన విద్యను అందిస్తున్నారని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆర్అండ్ఆర్ వన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను గురించి తల్లిదండ్రులకు, గ్రామస్తులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకు పోటీ తత్వం పెంపొందుతుందని, నిత్య జీవితంలో తలెత్తిన వివిధ సమస్యలను ఎలా అధిగమించాలో ప్రభుత్వ పాఠశాలల్లో నేర్పిస్తామన్నారు. సుమారుగా 90 శాతం ఉద్యోగాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికే వస్తున్నాయనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలన్నారు. డబ్బులు పెట్టికొనే విద్య మనకెందుకని, ప్రైవేటు విద్యపైన తల్లిదండ్రులు, ప్రజలు మోజు వీడాలన్నారు. పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలకు పంపించవద్దని మంజుల కోరారు. ఆరుగాలం చెమటోడ్చి కష్టపడి సంపాదించిన డబ్బును తల్లిదండ్రులు ఫీజుల పేరిట వృధా చేసుకోవద్దని సూచించారు. చక్కటి ఉచిత చదువుతోపాటు సకల సౌకర్యాలు కలిగిన మన ఊరిలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆర్అండ్ఆర్ వన్ ప్రభుత్వ పాఠశాల పిల్లల్ని అన్ని విషయాల్లో అద్భుతంగా తయారు చేస్తున్నామని చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో యూకేజి నుంచి 7వ తరగతి వరకు పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో బోధనను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యాయురాలు ఎం ప్రభావతి, ఆర్. రేణుక, బి. గీతా మాధురి, సీహెచ్ శ్వేత, శ్రీకరి, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# మరిగిన నూనెతో దాడి చేసిన మహిళ అరెస్ట్

**జయభేరి, పరవాడ :**



పరవాడ మండలంలోని సాలపువానిపాలెం గ్రామంలో సాలపు తాతారావు ఇంట్లో అద్దెకు నివసిస్తున్న గండికోట బాలకృష్ణ మరియు నక్క రవణమ్మ అలియాస్ ముంజి రవణమ్మ సహా జీవనం సాగిస్తూ ఉండేవారు. వారి మధ్య వ్యక్తిగత విభేదాల నేపథ్యంలో, నక్క రవణమ్మ వంటగదిలో ఉంచిన వంట నూనెను పాన్‌లో మరిగించి బాలకృష్ణ ముఖం, కళ్లపై వేయడం జరిగింది. ఈ దాడి కారణంగా బాలకృష్ణకు ముఖం, కళ్లపై తీవ్రమైన కాలిన గాయాలు ఏర్పడ్డాయి. అనంతరం నిందితురాలు రాత్రి సమయంలో అక్కడి నుండి పరారయ్యింది. సమాచారం అందుకున్న పరవాడ పోలీసులు కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు ప్రారంభించారు.పరవాడ డీఎస్పీ శ్రీ విశ్నుస్వరూప్ మార్గదర్శకత్వంలో,పరవాడ సీఐ ఆర్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఎస్ఐ వి. సత్యనారాయణ, నిందితురాలిని పూడిమడక జంక్షన్, అనకాపల్లి వద్ద గుర్తించి అరెస్టు చేసి, రిమాండ్ నిమిత్తం అనకాపల్లి కోర్టుకు తరలించారు.

బాధితుడు బాలకృష్ణ ప్రస్తుతం చికిత్స పొందుతూ ఉండగా, అతని పరిస్థితి స్థిరంగా ఉంది.నక్క రవణమ్మ గతంలో కూడా ఇదే బాలకృష్ణపై ఆసిడ్ దాడికి పాల్పడిన ఘటనలో ప్రధాన నిందితురాలిగా ఉంది. సంబంధిత కేసు ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా బుర్జా పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉంది.గండికోట బాలకృష్ణ స్వస్థలం గుంటూరు జిల్లా బ్రాడీపేట కాగా, నక్క రవణమ్మ శ్రీకాకుళం జిల్లా బుర్జా మండలం ఓవీ పేటకు చెందినవారు. బాలకృష్ణపై గతంలో దొంగతనానికి సంబంధించి పలు కేసులు నమోదయ్యాయని దర్యాప్తులో వెల్లడైంది అని ఆయన తెలిపారు.

# సమాజం పట్ల తమ బాధ్యతను పాత్రికేయులు నిర్వర్తించాలి




**జయభేరి, మేడ్చల్ :**



మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమని తాము అప్డేట్ చేసుకుంటూ తమ వృత్తిలో రాణించేందుకు పాత్రికేయులకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నాంపల్లి లోని మీడియా అకాడమీలో నిర్వహిస్తున్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పాత్రికేయులు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు లతో కలిసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత విలువలతో కూడిన వృత్తి జర్నలిజమని నిజాయితీ పారదర్శకతతో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో జర్నలిస్టులు విధులు నిర్వహించాలని అన్నారు. నూతన టెక్నాలజీని వినియోగించుకుని పాఠకులను ఆకర్షించే విధంగా వార్తలను సేకరించాలని అన్నారు. పత్రికా రంగంలో వచ్చిన నూతన చట్టాలపై చైర్మన్ పాత్రికేయులకు అవగాహన కల్పించారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకొని తమ వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని సమాజం పట్ల తమ వంతు బాధ్యతను పాత్రికేయులు నిర్వర్తించాలని అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అభివృద్ధి పురోగతిపై అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రస్తుతము 70% జిహెచ్ఎంసి పరిధిలోకి మారడం జరిగిందని అన్నారు జిల్లాలో ఇందిరమ్మ ఇల్లు ధాన్యం కొనుగోలు మూడు నెలలకు సరిపడా సన్నబియ్యం సన్న బియ్యం పంపిణీ వంటి ప్రభుత్వ పథకాలు కొనసాగుతున్నాయని పథకాల పురోగతిపై వివరణ ఇచ్చారు అనంతరం అదనపు కలెక్టర్ పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులకు చైర్మన్ సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ తరగతులకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శిక్షణ తరగతులను బోధించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా లోని సీనియర్ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.





## అర్హులైన వారికి మత్రమే ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ శ్రీను నాయక్

**జయభేరి, షాద్ నగర్, జూన్ 10 :**

షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నీరు పేదలకు ఇల్లు లేని పేదలకు ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షాద్ నగర్ కన్వీనర్ శీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గం పరిధిలోని అనేక గ్రామాల్లో ఇల్లు ఉన్నవారికి ఇంద్రమ్మ ఇండ్లను ఇచ్చి కట్టుకోండి అంటే ఎలా కట్టుకుంటారని అధికారులను ఆయన ప్రశ్నించారు. ఇల్లు లేని వారికే ఇల్లు ఇచ్చి కట్టుకోండి అంటే కట్టుకుంటారు తప్ప ఇల్లు ఉన్నవాళ్ళకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి కట్టుకోండి అంటే ఎలా సాధ్యమని ఆయన పంచాయతీరాజ్ అధికారులను ప్రశ్నించారు. గ్రామాలలో నిజమైన లబ్ధిదారులు పూరిగుడిసెలో ఉన్నవారు ఇల్లు కూలడానికి ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఆయన అన్నారు ప్రజలు ప్రతిరోజు ఆఫీసులో చుట్టూ తిరిగితే లిస్టులో మా పేరు లేదు నాకు ఇల్లు ఇప్పించండి అని అనేక మంది ప్రజలు తిరుగుతున్న రెండవ లిస్టులో మూడవ లిస్టులో మీ పేరు వస్తుందని కాలయాపన అధికారులు చేస్తున్నారని ఆయన విమర్శించారు ఇప్పటికైనా అధికారులు అధికార పార్టీ నాయకులు లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని ఇల్లు లేని వారికి ప్రభుత్వమే ఇంటి జాగా ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

## కాలనీవాసుల సమస్యల పై డిప్యూటీ కమీషనర్ తో సమావేశామైన కార్పొరేటర్



**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ లోని వివిధ కాలనీలా సమస్యలపై నేడు హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్యతో వారి కార్యాలయంలో సమావేశామైయ్యారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ హయత్ నగర్ డివిజన్ లోని ప్రధాన సమస్యలైన శానిటేషన్, వీధి దీపాలు, ఇంటి పన్ను వివిధ అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, బీజేపీ సీనియర్ నాయకులు సురేష్, సుభద్ర కాలనీ అధ్యక్షులు లక్ష్మణ స్వామి, కామల నగర్ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# సైదాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

- రాజ్యాంగమే మా జాతులను కాపాడుతుంది ఇది దళిత జాతుల విజయం
- చట్టం సామాన్య ప్రజలకు, పోలీసులకు సమానమే అని నిరూపించబడింది
- మహేందర్ కుటుంబానికి ప్రాణహాని ఉంది వారికీ ఏమైనా జరిగితే ఎస్సై భార్గవ్ దే బాధ్యత-తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్




**జయభేరి, హుజూరాబాద్ :**

హుజూరాబాద్ పట్టణంలో గల ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి మాట్లాడుతూ గత నెల రోజుల కిందట దళితుడైన బత్తుల మహేందర్ ను ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి, అజయ్ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంలో దళిత సమాజం విజయంగా భవిస్తున్నాము అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై చట్టం పై గౌరవంతో పోరాడాము ఆ పోరాట ఫలితమే ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ కానిస్టేబుల్స్ పై కేసు నమోదు చేయడం జరిగింది పోలీసులపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే పోలీస్ అధికారులు తప్పులు చేస్తే చూస్తూ ఊరుకోవద్దని తప్పకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అలాంటప్పుడే పోలీసులపై గౌరవం ఉంటుందని లేకుంటే పోలీస్ వ్యవస్థ పైనే నమ్మకం పోతుందని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాము.

పోలీసు అధికారులు ఇప్పటికైనా అన్యాయాన్ని గుర్తించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినందుకు వారికి ప్రజల్లో గౌరవం పెరిగిందని తెలియజేస్తున్నాం మా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన తప్పకుండా వారి పక్షాన పోరాడుతామని మా జాతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని తప్పకుండా రాజ్యాంగం పరిధిలో పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేస్తున్నాం.

ఎస్సై భార్గవ్ ను కానిస్టేబుల్స్ ను వెంటనే సస్పెండ్ చేస్తూ అరెస్టు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.

ఈ విలేకరుల సమావేశంలో బాధితుడు బత్తుల మహేందర్, బాధితుడి తల్లి బత్తుల శంకరమ్మ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ న్యాయవాది జీడి రవితేజ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మాదిగ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## వీలైనంత త్వరగా కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తాం

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్లోని డిఫెన్స్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నేడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారిని వారి నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా డిఫెన్స్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలోని రోడ్. No. 3 పార్క్ లో హై మాక్స్ లైట్, గ్రీనరీ ఏర్పాటు చైయాలని, అదేవిధంగా కాలనిలోని పలు విధుల్లో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజ్ మరియు సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని తెలపడంతో కార్పొరేటర్ స్పందించి సంబంధిత అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా డిఫెన్స్ కాలనీవాసుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని వారు డిఫెన్స్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సత్తి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వాసు గౌడ్, ఆలయ కమిటి లక్ష్మణ్, సంక్షేమ సంఘం సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, లచ్చి రెడ్డి, భజన్ నాయక్, సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగేశ్వర్ రావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావుకు కోర్టులో ఊరట



**జయభేరి, హైదరాబాద్, జూన్ 10:**

మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట దక్కింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఎన్నిక చెల్లదంటూ కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. గతంలో జరిగిన ఎన్నికల అఫిడవిట్ లో హరీష్ రావు తప్పుడు సమాచారాన్ని అందించి గెలుపొందారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అఫిడవిట్ లో తప్పుడు సమాచారం ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన హరీష్‌రావుపై అనర్హత వేటు వేయాలని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, తాజాగా ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు హరీష్ రావు ఎన్నికకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టి వేసింది. కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌కు సైరన ఆధారాలు లేకపోవడంతో హైకోర్టు ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్టు తెలుస్తోంది.కాగా.. హైకోర్టులో తనకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టివేయడంపై మాజీ మంత్రి హరీష్‌రావు స్పందించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కేసులు వేస్తూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ కోర్టు బుద్ధి చెప్పిందని ఆయన అన్నారు. న్యాయస్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అడుగడుగునా ఎదురుదెబ్బలు తగులుతున్నాయని ఆయన విమర్శించారు. మొన్నటి ఫోన్ టాపింగ్ కేసైనా, ఇప్పుడు ఎన్నిక చెల్లదనే కేసు అయినా దురుద్దేశపూర్వకంగా పెట్టిందేనని ఆయన చెప్పుకొచ్చారు.తమకు న్యాయస్థానాలపై పూర్తి నమ్మకం ఉందని..ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. అధికార పార్టీ ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు రాజకీయాలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై దృష్టి సాధించాలని హరీష్ రావు వ్యాఖ్యానించారు. వారు పెట్టే అక్రమ కేసులకు భయపడేది లేదని. తాము ప్రజల తరపున ఎప్పుడూ అధికార పార్టీని ప్రశ్నిస్తూనే ఉంటామని హరీష్ రావు స్పష్టం చేశారు.

## అమరావతి మహిళలలపై వ్యాఖ్యలు

- ఉమెన్ కమిషన్ ఫైర్



**జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 10:**

అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్ డిబేట్ లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీని ఆదేశించింది. ఈ మేరకు ఎన్‌సీడబ్ల్యూ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు ఒక లేఖ రాశారు.అమరావతి ప్రాంతంలో ఉద్యమిస్తున్న మహిళలపై జర్నలిస్టు కృష్ణంరాజు అనుచితంగా మాట్లాడారంటూ వచ్చిన ఆరోపణలను జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా ఖండించింది. ఇటువంటి వ్యాఖ్యలు మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని కమిషన్ అభిప్రాయపడింది. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు ముందుండి కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా కమిషన్ గుర్తుచేసింది.ఈ వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించి వివిధ మీడియా మాధ్యమాల్లో ప్రసారమైన కథనాలను ఆధారంగా చేసుకుని, ఎన్‌సీడబ్ల్యూ ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించినట్లు తెలుస్తోంది. జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల విషయంలో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేస్తూ, మూడు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర డీజీపీని కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ తన లేఖలో ఆదేశించారు. కృష్ణంరాజు అమరావతిని 'వేశ్యల రాజధాని' అని వ్యాఖ్యానించడం తీవ్ర ఆగ్రహావేశాలకు గురిచేసింది. దీనికి సంబంధించిన కేసులో సాక్షి టీవీ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్ట్ చేయడం తెలిసిందే.



## 146 కోట్లకు చేరుకున్న భారత దేశ జనాభా

- ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా నిలువనున్న భారత్
- యూఎన్ డెమోగ్రాఫిక్ రిపోర్టులో వెల్లడి

**జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 10:**

: 2025 సంవత్సరంలో భారత దేశ జనాభా 146 కోట్లకు చేరుకుంటుందని ఐక్యరాజ్యసమితి ఓ నివేదిక రిలీజ్ చేసింది. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తుందని యూఎన్ డెమోగ్రాఫిక్ రిపోర్టులో తెలిపారు. దేశంలో పునరుత్పత్తి శాతం(Fertility Crisis) పడిపోయినట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. యూఎన్ఎఫ్‌పీఏ 2025 స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్టులో ఈ విషయాన్ని తెలిపారు. లక్షల సంఖ్యలో జనం ఫెర్టిలిటీ లక్ష్యాలను అందుకోవడం లేదని ఆ రిపోర్టులో చెప్పారు. ఇది నిజమైన సంక్షోభంగా మారుతోందని, దీనికి గల కారణాలు కూడా భిన్నంగా ఉన్నాయని, శృంగారం..కాంట్రాసెప్షన్, ఫ్యామిలీ అంశాల్లో అవగాహన మారడం వల్ల ఈ సమస్య తలెత్తినట్లు ఆ రిపోర్టులో తెలిపారు.భారత్‌లో ఫెర్టిలిటీ రేటు తగ్గిందని, ఆ రేటు 1.9 శాతానికి తగ్గినట్లు రిపోర్టులో వెల్లడించారు. ఆ రేటు కనీసం 2.1గా ఉండాల్సి ఉంది. అంటే భారతీయ మహిళలు సగటున తక్కువ మంది పిల్లలకు జన్మనిస్తున్నట్లు అంచనా వేశారు. బర్త్ రేట్ స్లోగానే ఉన్నా..దేశంలో యువత జనాభా బాగానే ఉన్నట్లు పేర్కొన్నారు. 0 నుంచి 14 ఏళ్ల వారి సంఖ్య 24 శాతంగా, 10 నుంచి 19 ఏళ్ల వారి సంఖ్య 17 శాతంగా, 19 నుంచి 24 వరకు 26 శాతంగా ఉన్నట్లు తేల్చారు. 15 నుంచి 64 ఏళ్ల వర్కింగ్ గ్రూపులో ఉన్నవారి సంఖ్య 68 శాతంగా ఉన్నట్లు తెలిసింది. 65 ఏళ్లు దాటిన వారి సంఖ్య ఏడు శాతంగా ఉంది. అయితే భవిష్యత్తులో వయోవృద్ధుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.2025లో పుట్టిన వారి జీవన కాల అంశాన్ని నిర్ధారించారు. సగటున మగవాళ్లు 71 ఏళ్లు, ఆడవాళ్లు 74 ఏళ్లు బ్రతికే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేశారు. భారత జనాభా త్వరలో 150 కోట్లకు చేరుకుంటుందని, ఆ తర్వాత 170 కోట్ల వరకు వెళ్తుందని, అయితే మరో 40 ఏళ్లలో ఆ జనాభా తరుగుదల స్టార్ట్ అవుతుందని రిపోర్టులో పేర్కొన్నారు.

## తీన్మార్ మల్లన్న కుట్ర ఇది




**జయభేరి, తుంగతుర్తి :**

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తనపై కుట్ర చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్. కావాలని సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ చేసి తన పరువుకు భంగం కలిగిస్తున్నారంటూ.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని.. తుంగతుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యకర్తలు ఇతర పనుల నిమిత్తం వచ్చినట్లు వచ్చి, తనతో మాటలు కలిపి, మాటల సందర్భంలో మాట్లాడిన మాటలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి తన పదవికి తనకు అప్రతిష్ట తెచ్చే పనులు చేస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# బోనాల సందడి షురూ

**జయభేరి, హైదరాబాద్, జూన్ 10**



తెలుగింటి ఆడబడుచులు జరుపుకునే ఘనమైన పండగ బోనాలు పండగ. ఆషాడం మాసం వస్తుందంటే చాలు తెలంగాణ రాష్ట్రంలో బోనాల సందడి మొదలవుతుంది. వర్షాకాలం ప్రారంభంలో ఎటువంటి సీజనల్ వ్యాధులు రాకుండా.. ప్రజలు సుఖ శాంతులతో జీవించాలంటూ అమ్మవారిని వేడుకుంటూ బోనం సమర్పించే పండగ. గోల్కొండ కోటలో అమ్మవారికి బోనాలు సమర్పించడంతో మొదలయ్యే ఈ వేడుకలు ఆషాడం మాసంలోని ఆదివారం అంగరంరంగ వైభవంగా జరుపుకుంటారు. ఈ వేడుకల కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు మొదలు పెట్టింది.మరికొన్ని రోజుల్లో ఆషాడ మాసం రానుంది. ఈ నేపధ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో జూన్ 26వ తేదీ నుంచే బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి రివ్యూ మీటింగులో మంత్రి కొండా సురేఖ పలు సూచనలు చేశారు.

జంట నగరాల్లోని మొత్తం 28 టెంపుల్స్ లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు. ఒకవేళ బోనాల ఏర్పాట్లకు ఈ డబ్బులు సరిపోలేదు ఇంకా కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్తామని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు ఎక్కడా రానివ్వకుండా ఏర్పాట్లు చేయాలనీ అధికారులకు సూచించారు. గత సంవత్సరం



పొన్నం ప్రభాకర్ కే ఇబ్బంది వచ్చింది. ఈసారి అలాంటి సన్నివేశం మళ్ళీ రిపీట్ కావొద్దని అధికారులకి సూచిస్తున్నా అని అన్నారు మంత్రి కొండా సురేఖ.

ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని.. గతంలో ఏర్పాట్లు చేసే సమయంలో జరిగిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని.. మళ్ళీ జరగకుండా ఈ ఏడాది ముందస్తుగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని సూచించారు. జూన్ 26న ఆషాడం మాసం ప్రారంభం కానుంది.

గురువారం కనుక తొలి బోనం గోల్కొండలోని అమ్మవారికి సమర్పించడంతో బోనాల సంబురాలు ప్రారంభం అవుతాయి. తర్వాత వరసగా బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. ఈ సంబురాల్లో రంగం, తొట్టెల ఊరేగింపు కూడా ఉంటుంది. కనుక దేవాలయాలకు ఇచ్చే చెక్స్ రెవెన్యూ అండ్ ఎండోమెంట్ కోఆర్డినేట్ చేసుకొని పండగ లకు ముందే పనులను పూర్తి చేయాలని.. ఈ బోనాల సందర్భంలో విధులను నిర్వహించే అధికారులు.. ఉద్యోగంలా భావించకుండా.. ఒక సేవ చేస్తున్నామని భావించాలని చెప్పారు. ఎందుకంటే సాంస్కృతిక కార్యక్రమాలు దైవ చింతనతో జరగాలని అన్నారు.

అదే విధంగా బోనాల జాతరలో విధులను నిర్వహించే పోలీస్ సిబ్బంది.. లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని రకాల డిపార్ట్మెంట్ లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మొత్తం మీద ఈ బోనాల జాతరలో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో భక్తులు వస్తారని.. కనుక ఎటువంటి తలెత్తకుండా.. ఏర్పాట్లలో ఎక్కడ లోపం లేకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు మంత్రి కొండా సురేఖ.

# మంత్రి లోకేష్ 65వ రోజు ప్రజాదర్బార్


- వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి వినతులు స్వీకరణ
- జోరువానలోనూ ప్రజాదర్బార్ కొనసాగింపు
- చివరి వ్యక్తి వరకూ కలిసి ఫోటోలు దిగిన మంత్రి లోకేష్

**జయభేరి, విశాఖపట్నం:**

కూటమి ప్రభుత్వంలో ప్రజాసమస్యల త్వరితగతిన పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషిచేస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. ఉత్తరాంధ్రలో తన రెండో రోజు పర్యటనలో విశాఖ పార్టీ కార్యాలయంలో 65వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్యుల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలుసుకుని వారి సమస్యలు విన్నారు. ఆయా వినతులపై అక్కడికక్కడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

**అనాథలా వదిలేశారు, ఆదుకోండి!**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు నెలవారీ జీతం చెల్లించడంతో పాటు ఇంటర్ జోనల్ బదిలీలకు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజెస్ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇటీవల తన భర్త మరణించారని, ఉన్న ముగ్గురు పిల్లలు తనను అనాథలా వదిలేశారని, వృద్ధాప్య పెన్షన్ అందించి ఆదుకోవాలని విశాఖకు చెందిన అవ్వా కాంతం విన్నవించారు. రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో తన భర్త మరణించారని, తమ కుటుంబానికి చెందవలసిన ఆస్తిని అత్త, మామ, మరిది అన్యాయంగా కాజేశారని



విశాఖకు చెందిన రెడ్లదిన్నె శ్రావణి మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆదరణ లేక ఇద్దరు చిన్నపిల్లలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, విచారించి తగిన న్యాయం చేయాలని కోరారు. ప్రతిపక్ష నేతగా చంద్రబాబునాయుడు 2020లో విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు వైసీపీకి చెందిన కేకే రాజు సదరు పర్యటనను అడ్డుకుని నానా బీభత్సం సృష్టించారని, పోలీసులు తూతుమంత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని విశాఖ తాటిచెట్లపాలెంకు చెందిన కే.గోపాల్ రెడ్డి మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి గతంలో కేటాయించిన రెండున్నర ఎకరాల స్థలంలోనే శాశ్వత భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆనందపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో తమకు పసుపుకుంకుమ కింద ఇచ్చిన 1.09 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, ఈ భూమి తమకు వంశపారపర్యంగా వచ్చిందని, అయితే 2022లో జరిగిన రీసర్వేలో ఎఫ్ఎమ్ బీలో సదరు భూమి సబ్ డివిజన్ ను తప్పుగా నమోదు చేయడంతో ఇబ్బందులు పడుతున్నామని విశాఖ శాతవాహన నగర్ కు చెందిన వై.వసంత లక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. రీసర్వేలో జరిగిన తప్పులను సరిదిద్ది సదరు భూమిని ఆన్ లైన్ లో నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ లంకలపాలెంలోని కోనేరు అభివృద్ధి పనుల్లో రూ.1.20 కోట్ల నిధుల గోల్ మాల్ జరిగిందని, దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని 79వ వార్డు కార్పోరేటర్ రౌతు శ్రీనివాస మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఆయా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

**జోరువానలోనూ ఆగని ప్రజాదర్బార్**


విశాఖ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ జోరువానలోనూ కొనసాగింది. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి పలు సమస్యలపై వినతులు ఇచ్చేందుకు ఉదయం విశాఖ పార్టీ కార్యాలయానికి ప్రజలు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. ఈ సమయంలో భారీ వర్షం కురిసింది. జోరువానలోనూ ప్రజాదర్బార్ ను కొనసాగించిన మంత్రి..ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చివరి వ్యక్తి వరకు కలిసి అందరితో ఫోటోలు దిగారు. ప్రజాసమస్యల పరిష్కారంపై మంత్రి లోకేష్ చిత్తశుద్ధి పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



# న్యూఏజ్ లవ్‌స్టోరీ సయారా

ఆషికి 2, మలంగ్, ఏక్ విలన్ వంటి ప్రేమకథా చిత్రాల్ని రూపొందించిన దర్శకుడు మోహిత్ సూరి తాజా చిత్రం 'సయారా'. ప్రముఖ నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిల్మ్స్ తెరకెక్కిస్తున్నది. అనీత్ పద్దా కథానాయికగా నటిస్తున్నది. ఈ సినిమా నుంచి 'బర్బాద్..' అనే ప్రేమగీతాన్ని విడుదల చేశారు. దిరిష్ స్వరకల్పన చేస్తూ సాహిత్యాన్ని అందించాడు. జుబిన్ ఆలపించారు. ఈ సినిమా గురించి దర్శకుడు మోహిత్‌సూరి మాట్లాడుతూ 'న్యూఏజ్ లవ్‌స్టోరీ ఇది. నేటి యువత మనోభావాలకు అద్దంపట్టేలా ఉంటుంది. సంగీతభరిత ప్రేమకథా చిత్రంగా మెప్పిస్తుంది. 'బర్బాద్..' పాటలో లోతైన భావాలున్నాయి. ప్రేమికుల గొప్పదనాన్ని చాటుతూ, ప్రణయబంధంలోని మాధుర్యాన్ని తెలియజేస్తుంది. ఓ హృద్యమైన ప్రేమకథగా 'సయారా' అందరిని మెప్పిస్తుంది' అన్నారు. జూలై 18న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# నెటిజన్‌కు అమితాబ్ కౌంటర్



బాలీవుడ్ లెజెండ్, బిగ్‌బీ అమితాబ్ బచ్చన్ సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు తన సినిమాల విశేషాలను పంచుకుంటూ అభిమానులు అడిగిన ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిస్తుంటారు. సోమవారం రాత్రి ఎక్స్ (ట్విట్టర్)లో అభిమానులతో ఓ సెషన్ నిర్వహించారాయన. ఇందులో ఓ అభిమాని వ్యంగ్యంగా అడిగిన ప్రశ్నకు అమితాబ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈ సెషన్‌లో ఆరోగ్యానికి సంబంధించిన పలు అంశాలను చర్చించారు అమితాబ్. 'మీరు సుదీర్ఘ కాలం జీవించాలంటే మీ గాడ్జెట్స్‌ను బ్రేక్ చేయండి' అని సూచించారు. ఇది చూసిన ఓ నెటిజన్ 'మీరు టైంకు నిద్రపోండి. లేకపోతే ఎక్కువకాలం జీవించలేరు' అని కామెంట్ చేశారు. ఆ వ్యక్తికి అంతే వ్యంగ్యంగా రిప్లై ఇచ్చారు బిగ్‌బీ. 'నా మరణం గురించి మాట్లాడినందుకు మీకు ధన్యవాదాలు..అంతా ఈశ్వరుని దయ' అంటూ నమస్కరిస్తున్న ఎమోజీని జత చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. అనంతరం ఉత్తమ జీవన మార్గాలను ఉదహరిస్తూ అమితాబ్‌బచ్చన్ వరుస పోస్ట్‌లు పెట్టారు. ప్రస్తుతం ఆయన తెలుగులో 'కల్కి 2'లో నటిస్తున్నారు.

# 27 ఏళ్లకే కోట్లలో సంపాదన..

తెలుగులో చేసింది ఒక్క సినిమానే.. కానీ ఊహించని స్టార్ డమ్ సంపాదించుకుంది. ఆ బ్యూటీ మరెవరో కాదండోయ్.. బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్. ప్రస్తుతం ఈ అమ్మడు వయసు 27 సంవత్సరాలు మాత్రమే. కానీ ఇప్పటికే కోట్లు సంపాదించిందని టాక్. ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ. 5 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటుందట. అతిలోక సుందరి శ్రీదేవి, బోనీ కపూర్ దంపతుల పెద్ద కూతురు జాన్వీ కపూర్. ధడక్ సినిమాతో సినీరంగంలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమాతోనే విజయం సాధించింది. ఆ తర్వాత హిందీలో వరుస సినిమాల్లో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఇప్పుడు తెలుగులో వరుస సినిమాల్లో నటిస్తుంది. ఇటీవలే యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతోపాటు తనదైన నటనతో తెలుగు వారి హృదయాలు గెలుచుకుంది. ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన పెద్ది చిత్రంలో నటిస్తుంది. అలాగే దేవర 2లోనూ భాగం కానుంది. మరోవైపు హిందీలోనూ వరుస సినిమాల్లో నటిస్తుంది ఈ ముద్దుగుమ్మ. అలాగే సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా జాన్వీకి సంబంధించిన చిన్నాటి ఫోటో ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతుంది. తెలుగులో మరిన్ని సినిమాల్లో నటించనుందట ఈ అమ్మడు.



# ఉన్నట్టుండి జోరు పెంచిన నిత్యా



ఇప్పుడున్న నయా ట్రెండ్‌లో నయనతారని లేడీ సూపర్‌స్టార్ అన్నట్టు.. సహజనటి ట్యాగ్ నిత్యామేనన్‌కి ఇచ్చేయాల్సిందేనని అంటున్నారు ఫ్యాన్స్. కేరక్టర్ ఎలాంటిదైనా దాని అంతు చూసేదాకా వదలరు. మన పక్కింట్లోనో, ఎదురింట్లోనో ఇలాంటి కేరక్టర్ ఉండే ఉంటుందనే ఫీల్ తెప్పించేస్తారని పొడుగుతున్నారు. ఇంత సడన్‌గా నిత్య గురించి టాపిక్ ఏంటి? అంటారా? 2022 వైబ్‌ని ఈ ఏడాది రీక్రియేట్ చేయాలని ఫిక్సయిపోయారు నిత్యామేనన్. 2023, 2024లో మిస్ అయిన అన్నీ ఛాన్సులను ఈ ఏడాది ఎలాగైనా అందిపుచ్చుకోవాలని అనుకుంటున్నట్టున్నారు. ఆమె లైనప్ చూసిన వారు కూడా ఆ విషయాన్నే కన్‌ఫర్మ్ చేస్తున్నారు. తిరు చిత్రంబలం కాంబో ఈ ఏడాది రిపీట్ అవుతోంది. ధనుష్‌తో ఇడ్లీ కడై సినిమా చేస్తున్నారు నిత్యామీనన్. ఆ సినిమాను తలదన్నేలా ఈ సినిమా ఉంటుందన్నది ధనుష్ చెబుతున్న మాట. ఈ పెయిర్‌కి ఆల్రెడీ సూపర్ పాజిటివ్ బజ్ ఉండటంతో సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచే హైప్ భీభత్సంగా కనిపిస్తోంది. ఇటు విజయ్ సేతుపతితో తలైవన్ తలైవిలో నటిస్తున్నారు. పరోటా మాస్టర్‌గా విజయ్ సేతుపతి, ఆయన భార్యగా నిత్యామీనన్ చేస్తున్న సందడి ఆల్రెడీ ఆడియన్స్ కి రీచ్ కావడం మొదలైంది. సో, ఈ సినిమా రిలీజ్ కోసం మేం వెయిటింగ్ అంటూ పచ్చజెండా చూపిస్తున్నారు ఫ్యాన్స్. ఆల్రెడీ ఈ ఏడాది సంక్రాంతికి కాదలిక్క నేరమిల్లై అంటూ సక్సెస్ చూశారు నిత్యామీనన్. రవి మోహన్ హీరోగా నటించిన ఈ సినిమా కోలీవుడ్‌లో డీసెంట్‌గా హిట్‌గా పేరు తెచ్చుకుంది. ఫ్యామిలీ ఆడియన్స్ కి బాగా కనెక్ట్ అయింది. సో, సూపర్ సక్సెస్‌తో స్టార్ట్ అయిన ఇయర్.. సేమ్ వైబ్‌ని కంటిన్యూ చేస్తుందన్నది నిత్య నమ్మకం.

# ఓటీటీలోకి సంతానం హారర్ కామెడీ..




ప్రముఖ తమిళ నటుడు సంతానం నటించిన హారర్ కామెడీ చిత్రం 'డీడీ నెక్స్ట్ లెవెల్'. తమిళ హారర్ కామెడీ ఫ్రాంచైజీ డీడీ నుంచి వచ్చిన నాలుగో చిత్రమిది. ఈ సినిమాకు ఎస్. ప్రేమ్ ఆనంద్ దర్శకత్వం వహించగా.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్, ది షో పీపుల్ బ్యానర్‌లపై వెంకట్ బోయనపల్లి, ఆర్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. సంతానంతో పాటు గౌతం వాసుదేవ్ మీనన్, సెల్వరాఘవన్, నిజల్గల్ రవి, గీతికా తివారీ, మొట్ట రాజేంద్రన్, యషికా ఆనంద్, కస్తూరి శంకర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. మే 16న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో తెలుగులో జూన్ 13 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది.

ఈ సినిమా కథ కృష్ణమూర్తి (సంతానం) అనే సినీ విమర్శకుడు, యూట్యూబర్ చుట్టూ తిరుగుతుంది. తన జెన్యూన్ రివ్యూలతో కృష్ణమూర్తి యూట్యూబ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంటాడు. అయితే ఒకరోజు కృష్ణమూర్తికి హిచ్‌కాక్ ఇరుదరాజ్ (సెల్వరాఘవన్) అనే దర్శకుడు తీసిన 'డీడీ నెక్స్ట్ లెవెల్' అనే సినిమా స్క్రీనింగ్‌కు హాజరుకావాలని ప్రత్యేక ఆహ్వానం వస్తుంది. దీంతో అతను తన కుటుంబంతో కలిసి ఆ సినిమా చూడడానికి వెళ్తాడు.

అయితే తాను వెళ్లింది ఒక దెయ్యాల థియేటర్ అని, అక్కడికి వెళ్తే బయటకు రావడం అసాధ్యమని కృష్ణమూర్తికి తెలుస్తుంది. గతంలో తాను రివ్యూ ఇచ్చిన ఒక సినిమా నిర్మాత తనపై పగ తీర్చుకోవడానికే ఇలా చేశాడని గ్రహిస్తాడు.

దీంతో ఆ థియేటర్ నుంచి ఎలాగైనా బయటపడాలని కృష్ణమూర్తి ప్రయత్నిస్తాడు. అయితే ఆ థియేటర్ నుంచి కృష్ణమూర్తి ఎలా బయటపడ్డాడు. అసలు కృష్ణమూర్తిని టార్గెట్ చేసిందెవరు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com